ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 28.05.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డీప్ ఫేక్ వంటి అధునాతన సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసులు సిద్ధంగా ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు గుజరాత్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

3. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. ఖరీఫ్ ప్రచారం 2026 జాతీయ సదస్సును కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.

--------------------------------

**PREZ-SIKKIM VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు సిక్కిం పోలీస్‌కు ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీస్ కలర్ పురస్కారాన్ని ప్రదానం చేశారు. గ్యాంగ్‌టక్‌లోని పాల్జోర్ స్టేడియంలో ఈ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ అవార్డును అందుకున్న దేశంలో 15వ రాష్ట్రంగా, ఈశాన్య ప్రాంతం నుండి 3వ రాష్ట్రంగా సిక్కిం నిలిచింది.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.... పోలీస్ బలగాలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు, పేదలు,

పిల్లల పట్ల వ్యవహరించేటప్పుడు పోలీసులు మరింత సున్నితంగా ఉండాలని చెప్పారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డీప్ ఫేక్ వంటి అధునాతన సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసులు సిద్ధంగా ఉండాలని ముర్ము పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సిక్కిం పోలీసులు ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడటంలో, అలాగే విపత్తు నిర్వహణలో సిక్కిం పోలీస్ పోషిస్తున్న పాత్రను రాష్ట్రపతి అభినందించారు.

**S/B – PREZ**

**NSD**

------------------------

**REV. EID-UL-AZHA**

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ఈరోజు భక్తిశ్రద్ధలతో దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ముస్లిం సోదరులు ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని జామా మసీదు, ఫతేపురి మసీదు, షాహీ ఈద్గాలలో ఈద్ ప్రార్థనలు జరుగుతున్నాయి.

భగవంతుని ఆజ్ఞకు లోబడి తన ఏకైక కుమారుడిని త్యాగం చేయడానికి ప్రవక్త ఇబ్రహీం చూపిన సంసిద్ధతను స్మరించుకుంటూ ఈద్-ఉల్-అజ్హా పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

**NSD**

------------------------

**PREZ – VP - PM EID UZ ZUHA**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, త్యాగం, నిస్వార్థ గుణాలకు, ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన, పేద ప్రజలకు , సేవ చేయడానికి ఈ పండుగ ప్రతికని రాష్ట్రపతి ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు.

ఈ పవిత్ర పండుగ అందరి జీవితాల్లో శాంతి, సంతోషాలు, సద్భావనను నింపాలని ఉప రాష్ట్రపతి ఆకాంక్షించారు.

ఈ పండుగ సమాజంలో సోదరభావాన్ని, సంతోషాన్ని మరింత పెంపొందిస్తుందని ఆకాంక్షిస్తూ ప్రధానమంత్రి సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు.

**NSD**

-----------------------

**PM-SAVARKAR**

వీర్ సావర్కర్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వీర్ సావర్కర్ ధైర్యం, దేశభక్తి ఎల్లప్పుడూ ప్రజలకు స్ఫూర్తినిస్తాయని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ తన జీవితాన్ని మాతృభూమి సేవకే అంకితం చేశారని, దేశం సిద్ధాంతం పట్ల అచంచలమైన భక్తి అంటే ఏమిటో వీర్ సావర్కర్ జీవితం, ఆయన రచనల నుండి మనం నేర్చుకోవచ్చని అమిత్ షా అన్నారు.

**NSD**

-----------------------

**PM-NTR**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆయనకు ఘన నివాళులర్పించారు. పేదలు, వెనుకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడేలా ప్రజ సంక్షేమం, పరిపాలన పట్ల ఎన్టీఆర్ చూపిన అంకితభావాన్ని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఎన్టీఆర్ కన్న కలలను,

ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఏపీ ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు.

**NSD**

-----------------------

**PM-MONGOLIA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన సాంచి స్థూపం నుండి బుద్ధుని శిష్యులైన శారిపుత్ర, మౌద్గల్యాయనులకు చెందిన పవిత్ర అవశేషాలను మంగోలియాకు పంపుతున్నారు.

ఈరోజు భోపాల్‌లోని రాజా భోజ్ విమానాశ్రయం నుండి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో వీటిని ఢిల్లీకి తరలిస్తారు.

రేపు న్యూఢిల్లీలోని నేషనల్ మ్యూజియంలో ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. ఆ తర్వాత, ఈనెల 30న భారతీయ వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో మంగోలియాకు తీసుకెళ్తారు.

ఈనెల 31 నుండి, మంగోలియా రాజధాని ఉలాన్‌బాతర్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. వీటిని దర్శించుకోవడానికి పది లక్షల మందికి పైగా భక్తులు, పర్యాటకులు వస్తారని అంచనా వేస్తున్నారు.

దీని వల్ల భారత్, మంగోలియా దేశాల మధ్య సాంస్కృతిక, ఆధ్యాత్మిక బంధాలను మరింత బలోపేతం చేస్తుంది. అలాగే, సాంచి వంటి బౌద్ధ పుణ్యక్షేత్రాలపై విదేశీ పర్యాటకులలో మరింత ఆసక్తిని పెంపొందిస్తుంది.

**NSD**

-----------------------

**AMIT SHAH - GUJARAT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు గుజరాత్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా, అహ్మదాబాద్, గాంధీనగర్ జిల్లాలలో పలు ప్రజా ఉపయోగ, విద్యా, గ్రామీణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.

**NSD**

------------------------

**CHOUHAN - KHARIF CAMPAIGN**

న్యూఢిల్లీలో ఈరోజు ఖరీఫ్ ప్రచారం 2026 జాతీయ సదస్సును కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చిస్తారు. వ్యవసాయం, ఉత్పాదకత పెంపు, వాతావరణ స్థితిస్థాపకత , రైతుల శ్రేయస్సుపై దృష్టి సారించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, ICAR ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

**NSD**

------------------------

**CABINET**

రేషన్ రవాణా, డీలర్ల మద్దతు సాంకేతిక పరిజ్ఞాన ఆధునికీకరణతో సహా ప్రజా పంపిణీ వ్యవస్థ ఆధునీకరణ పథకాన్ని 2031 మార్చి వరకు కొనసాగించేందుకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. సార్థక్ పీడీఎస్‌గా పిలిచే ఈ సమగ్ర పథకాన్ని 16వ ఆర్థిక సంఘం కాలపరిమితిలో, కేంద్ర వాటాగా 25 వేల 530 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ వాటాతో కొనసాగించనున్నారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.....

**S/B -ASHWINI VAISHNAV**

**NSD**

------------------------

**REV. PRADHAN-CBSE**

సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షల మూల్యాంకన ప్రక్రియకు సంబంధించి కొన్ని సమస్యలు వెలుగులోకి రావడంతో, రివాల్యుయేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. న్యూఢిల్లీలో ఈరోజు సీబీఎస్ఈ అధికారులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... ఈ లోపాలకు బాధ్యత వహిస్తూ ఈ సమస్యలకు తగిన పరిష్కారాలను కనుగొంటామని పేర్కొన్నారు. ఆన్-స్క్రీన్ మార్కింగ్ - **OSM** అనేది ఒక ప్రగతిశీల సాధనమని, దేశంలోని అనేక విశ్వవిద్యాలయాలు, సంస్థలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు సంస్థలు ఈ విధానం వైపు మొగ్గు చూపుతున్నాయని అన్నారు. దేశంలో ఈ విధానాన్ని అమలు చేయడం ఇదే తొలిసారి అని, OSM ప్రక్రియ ద్వారా సీబీఎస్ఈ మొదటిసారిగా దాదాపు 40 కోట్ల స్కాన్ చేసిన పేజీలను మూల్యాంకనం చేసిందని మంత్రి స్పష్టం చేశారు.

**NSD**

-----------------------

**KARNATAKA CM**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా చేయవచ్చనే వార్తల నేపథ్యంలో బెంగళూరులోని తన నివాసంలో ఈరోజు అల్పాహార సమావేశానికి తన క్యాబినెట్ సహచరులను ఆహ్వానించారు. సిద్ధరామయ్య నుండి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టబోతున్నారని ప్రచారంలో ఉన్న ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ఈ అల్పాహార సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఏదైనా జరిగితే.. తాము హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఈ అల్పాహార సమావేశానికి హాజరైన క్యాబినెట్ మంత్రులు తెలిపారు.

**NSD**

-----------------------

**BIHAR DEATHS**

బీహార్‌లోని ఉత్తర, తూర్పు ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, వడగండ్ల వానల కారణంగా ఎనిమిది మంది మరణించారు. ఖగరియా, ముజఫర్‌పూర్ జిల్లాలలో ఇద్దరి చొప్పున మరణించగా, ముంగేర్, భాగల్పూర్, తూర్పు చంపారన్, పశ్చిమ చంపారన్ జిల్లాలలో ఒకరేసి చొప్పున మరణించారు.

**NSD**

------------------------

**INDIA CHINA MEETING**

భారత్, చైనా దేశాలు సరిహద్దు ప్రాంతాలలోని తాజా పరిస్థితిని సమీక్షించాయి, అలాగే అక్కడ శాంతిభద్రతలను కాపాడటంలో సాధించిన పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశాయి. నిన్న బీజింగ్‌లో జరిగిన భారత్-చైనా సరిహద్దు వ్యవహారాల సంప్రదింపులు, సమన్వయ కార్యాచరణ యంత్రాంగం 35వ సమావేశంలో ఇరు దేశాలు సమీక్షించాయి. ఈ సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి జాయింట్ సెక్రటరీ సుజిత్ ఘోష్ నాయకత్వం వహించగా, చైనా ప్రతినిధి బృందానికి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ బౌండరీ అండ్ ఓషియానిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్ హౌ యాంకీ నాయకత్వం వహించారు.

**NSD**

------------------------

**EVE IMD WEATHER**

రాగల రెండు నుండి మూడు రోజుల పాటు తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈరోజు ఢిల్లీ, చండీగఢ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కొంకణ్, గోవా, ఒడిశా, పంజాబ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

రాబోయే రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో వేడి వాతావరణం ఉంటుందని ఐఎండీ పేర్కొంది.

**NSD**

**-----------------------**

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా రేపు జరగే క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో రాజస్థాన్ రాయల్స్ జట్టు తలపడుతుంది. ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది. కాగా, అంతకుముందు మంగళవారం ధర్మశాలలో జరిగిన క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను 92 పరుగుల తేడాతో ఓడించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు చేరుకుంది.

**NSD**

**-----------------------**

**NEELAM::JATIN 28.05.2026**

**PREZ-SIKKIM VISIT**

President Droupadi Murmu conferred the prestigious President’s Police Colour to the Sikkim Police today. The Alankaran Parade was held at the Paljor Stadium in Gangtok . Sikkim has become the 15th state of the country and 3rd from North East to receive this award. Addressing the event, President Droupadi Murmu urged the police force to be more citizen centric . She also emphased police to be more sensitive while dealing with the people particularly women , poor and children . Ms. Murmu said that police must be ready to deal with cyber crime, online fraud , deep fake etc. She hoped that the Sikkim Police would deal with these challenges by using all modern means. She appreciated the role of the Sikkim Police in maintaining law and order situation as well as mitigating disaster.

The President’s Police Colour is the highest ceremonial honour awarded to a police force in the country in recognition of exceptional

service, unwavering discipline, and dedication to the nation.

**<><><>MANAS/GANGTOK/MAIL/0957**

**SHUKLA::DIVYA MP-I 28.05.2026**

**PM-MONGOLIA**

On a special initiative of Prime Minister Narendra Modi, sacred relics from the UNESCO World Heritage Site Sanchi Stupa are being sent to Mongolia. These relics belong to two of Lord Buddha's most prominent disciples, Sariputra and Maudgalyayana

Today, they will be flown to Delhi from Bhopal's Raja Bhoj Airport with full state honours.

Tomorrow, the relics will be placed on public display at the National Museum in New Delhi. After that, on May 30, a special Indian Air Force aircraft will carry them to Mongolia.

From May 31, the relics will be kept for public viewing in Ulaanbaatar, the capital of Mongolia. More than ten lakh devotees and tourists are expected to visit.

This initiative will further strengthen the cultural and spiritual ties between India and Mongolia. It will also generate greater interest among foreign tourists in Buddhist pilgrimage sites like Sanchi.

**ABHINAV GOEL/BHOPAL/MAIL/0720**

**SHUKLA::DIVYA MP-I**

**28.05.2026**

**AMIT SHAH - GUJARAT**

Union Home Minister Amit Shah will be on a visit to Gujarat today. During his visit, the Minister is scheduled to inaugurate and lay the foundation stones of nearly a dozen public utility, education, and rural infrastructure projects in Ahmedabad and Gandhinaagr districts. We have a report from our correspondent:

**(V/CAPARNA KHUNT)**

"***Beginning his tour in Kalol tehsil in Gandhinagar, the Minister will dedicate several public amenities developed under corporate social responsibility initiatives, including the Jedva village lake, three newly built libraries, and new primary school buildings. In the evening, Mr. Shah will attend programs in Ahmedabad to inaugurate a new hostel building at the Mata***

***Umiya Dham complex in Sola and the 'Bharat Mata Square' at Bhimjipura. Later, the Home Minister will chair a high-level review meeting at the Shahibaug Circuit House to assess infrastructure readiness for the upcoming Olympic, Commonwealth, and World Police and Fire Games. Aparna Khunt // Akashvani News // Ahmedabad.***

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0535**

**NEELAM DP-I 28-04-2026**

**REV. PRADHAN-CBSE**

Union Education Minister Dharmendra Pradhan today said that re-evaluation process will now begin after certain issues have come to light regarding the CBSE Class 12th examination evaluation process. Speaking to Media after the meeting with CBSE officials in New Delhi, Mr Pradhan said that officials will ensure that no student query left unresolved and accountability will be ensured at all levels. Taking **responsibility** of discrepancies the Education Minister said that these issues will be rectified, and appropriate solutions will be worked out. He said that On-Screen Marking (OSM) is a progressive instrument and many universities and institutions in India, as well as several institutions across the world, are moving towards this system. He further added that this is the first time CBSE has implemented this system in the country and nearly 40 crore scanned pages were evaluated for the first time by CBSE through the OSM process.

**BYTE- DHARMENDRA PRADHAN**

**https://x.com/PTI_News/status/2059874635605578145?s=20**

**AKSHIT/1150**

**NEELAM DP-I 28-05-2026**

**INDIA CHINA MEETING**

India and China reviewed the situation in border areas and expressed satisfaction with progress made in maintaining peace and tranquility. The two countries reviewed the situation during the 35th meeting of the Working Mechanism for Consultation and Coordination on India-China Border Affairs (WMCC). The meeting was held yesterday in Beijing. The Indian delegation was led by Joint Secretary (East Asia), Sujit Ghosh and the Chinese delegation was led by Director General of the Boundary and Oceanic Affairs Department of the Chinese Ministry of Foreign Affairs Hou

Yanqi.

The Ministry of External Affairs said that the discussions were constructive and forward looking. The two sides discussed issues pertaining to delimitation, border management, mechanism building and cross-border cooperation. The Ministry said that the Indian side stressed on early meeting of the next Expert Level Mechanism on Trans-border Rivers. During the meeting, both sides agreed to maintain regular exchanges and contacts at the diplomatic and military levels through mechanisms including those that were agreed as part of outcomes of 24th Special Representatives (SR) Talks. They also agreed to work together to make substantive preparation for the next meeting of the SR to be held in China. The Indian delegation leader met Director General of Department of Asian Affairs of Chinese Ministry of Foreign Affairs Liu Jinsong and made a courtesy call on Chinese Assistant Foreign Minister Hong Lei.

**AKSHIT/1021**

**NEELAM::JATIN DP-I**
**28.05.2026**
**KARNATAKA CM**

Karnataka Chief Minister Siddaramaiah had invited his Cabinet colleagues for a breakfast meeting at his residence today in Bengaluru as news of his probable resignation spread everywhere. Deputy Chief Minister D K Shivakumar who is said to take over the mantle from Siddaramaiah was present in this breakfast meeting. The Chief Minister's office has released photos of D K Shivakumar hugging and touching the feet of Siddaramaiah during the meeting. The Cabinet ministers who attended the breakfast meeting have said that they will abide by the decision of the High Command if any of the Chief Minister changes in the state.

**<><><>SUDHINDRA/BENGALURU/MAIL/1128 HRS**

**SHUKLA::DIVYA DP-I**
**28.05.2026**
**BIHAR DEATHS**

At least 8 people were killed across northern and eastern parts of Bihar following a wave of severe thunderstorms, lightning strikes, and hailstorms. According to official reports, Khagaria and Muzaffarpur districts recorded two fatalities each, while Munger, Bhagalpur, East Champaran,

and West Champaran reported one death each.

Chief Minister Samrat Choudhary expressed grief over the loss of lives and directed authorities to immediately disburse an ex-gratia compensation of 4 lakh rupees each to the next of kin of the deceased.

**AJAY KUMAR/ PATNA/ MAIL/0827 HRS.**

**Cabinet**

The Cabinet Committee on Economic Affairs (CCEA) approved the continuation of the scheme to modernise the public distribution system (PDS) including ration transport, dealer support and technology upgrades, till March 2031. The umbrella scheme called "Scheme for Assistance in Ration Transport and Handling-Income with Automation in PDS" (SARTHAK PDS) has been cleared in the 16th Finance Commission cycle award period, with an outlay of 25 thousand 530 crore rupees as Central share. Information and Broadcasting Minister Ashwini Vaishnaw made the announcement regarding Cabinet's decision while briefing media in New Delhi.

**[S/B -ASHWINI VAISHNAV - 35 SECS ]**

**SHUKLA::DIVYA MP-I**
**28.05.2026**
**REV. EID-UL-AZHA**

The festival of sacrifice, Eid-ul-Azha or Baqraeed is being celebrated with religious fervour and gaiety in various parts of the country today.The faithfuls are offering Eid prayers in Eidgahs and grand mosques.

In national capital Delhi, main Eid prayers congregations are being held at Jama Masjid, Fatehpuri mosque and Shahi Eidgah.

Eid-ul-Azha is celebrated to commemorate the willingness of Prophet Ibrahim to sacrifice his only son in obedience of God's command.

Elaborate security arrangements have been made on the occasion.

**SHAMIM IRFAN/URDU UNIT /MAIL/0730**

**SHUKLA DP-I 28.05.2026**
**VP-EID UL ADHA**

Vice President C P Radhakrishnan has greeted people on the occasion of Eid-ul-Adha. In a social media post, Mr Radhakrishnan hoped that the sacred occasion will bring peace, happiness, and goodwill to all.

**<><>ANUPAM/0844**

**SHUKLA DP-I 28.05.2026**

**PM-EID UL ADHA**

Prime Minister Narendra Modi has greeted people on the occasion of Eid ul-Adha. In a social media post, Mr Modi hoped that the occasion will deepen the spirit of brotherhood and happiness in the society. He also prayed for everyone’s success and good health.

**<><>ANUPAM/0830**

**SHUKLA DP-I 28.05.2026**

**PM-SAVARKAR**

Prime Minister Narendra Modi today remembered Veer Savarkar on his birth anniversary. In a social media post, Mr Modi said, the courage and patriotism of Veer Savarkar will always inspire people. The Prime Minister said, Veer Savarkar's intellect and emphasis on social reform are also noteworthy.

**<><>ANUPAM/0833**

**SHUKLA MP-I 28.05.2026**

**HM-SAVARKAR**

Home Minister Amit Shah today paid tribute to Swatantryaveer Vinayak Damodar Savarkar on his birth anniversary. In a social media post, Mr Shah said, the fearless warrior of the freedom struggle, Veer Savarkar, dedicated his entire life to the service of the motherland. He said, from the life and writings of Veer Savarkar, we can learn what unwavering devotion to the nation and ideology truly means. Mr Shah said, the statement of Veer Savarkar, O Motherland! Life without you is akin to death, reflects the boundless love he held for the nation. He said, Veer Savarkar staunchly opposed social evils like untouchability and united the people of the country and his life will continue to guide people for ages to come.

**ANUPAM/0758**

**SHUKLA DP-I 28.05.2026**

**PM-NTR**

Prime Minister Narendra Modi today paid tributes former Andhra Pradesh Chief Minister and popular film actor N T Rama Rao on his birth anniversary. In a social media post, Mr Modi said, NTR is fondly

remembered for his commitment towards public welfare and governance which ensured dignity for the poor and marginalised. The Prime Minister said, NTR's contributions to cinema continue to captivate generations. He said, the life and ideals of NTR remain a source of immense inspiration. Mr Modi said, the NDA Government in Andhra Pradesh, under the leadership of Chandrababu Naidu is committed to advancing the aspirations of NTR which he cherished for the people.

**<><>ANUPAM/0840**

**SHUKLA MP-I 28-05-2026**
**IMD WEATHER**

India Meteorological Department (IMD) has said that heat wave to severe heat wave conditions are expected to continue over central and northwest India during the next two days. The Weather Agency has issued red colour warning for heat wave to severe heat wave conditions over Eastern Madhya Pradesh and Vidarbha today. Heat Wave Conditions are also expected over Delhi, Chandigarh, Rajasthan, Chhattisgarh, Haryana, Himachal Pradesh, Konkan, Goa, Odisha, Punjab, Telangana, and Uttar Pradesh today. IMD has forecast Hot and Humid weather conditions over Andhra Pradesh, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal during the next two days. While warm night conditions are expected over Odisha today, dust storm is expected over Rajasthan and Uttar Pradesh.

The Met Department further predicted heavy rainfall very over parts of North East India, Bihar, Tamil Nadu and Puducherry today. IMD said that Thunderstorms accompanied with Hailstorms are expected over Delhi, Uttar Pradesh, Gangetic West Bengal, Haryana, Chandigarh, Himachal Pradesh, Punjab and Uttarakhand during the next two days. IMD also predicted thunderstorm accompanied with lightning and gusty winds over Andaman and Nicobar Islands and South Interior Karnataka tomorrow.

For Delhi, IMD has predicted that maximum temperature will be around 42 to 44 degrees Celsius today, while the minimum temperature will hover around 27 to 29 degrees Celsius.

**ANUPAM/RISHU/SAMARTH/0717**